# ప్రగతి బాటలో ఎల్‌బీనగర్

**ప్రభుత్వ నిధులతో పూర్తిగా మారిన గ్రామ రూపురేఖలు | ఎమ్మెల్యే చొరవతో మరింత అభివృద్ధి**


ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేసిన సీసీరోడ్డు

గరిడేపల్లి, అక్టోబర్ 19 : చూసేందుకు జాతీయ రహదారికి పక్కనే ఉన్నా గతంలో అనేక సమస్యలతో కొట్టిమిట్టాడిన ఎల్‌బీనగర్ ప్రస్తుతం ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయింపుతో గ్రామం తన రూపురేఖలు పూర్తిగా మార్చుకుని అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నది. గరిడేపల్లి మండలంలోని ఎల్‌బీనగర్(లాల్ బహుదూర్ నగర్) గ్రామ జనాభా సుమారు 850 కాగా, 8 వార్డులు ఉన్నాయి. వాస్తవంగా ఈ ఊరు మిర్యాలగూడ, కోదాడ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్నా అభివృద్ధికి నోచుకోక అలాగే ఉండి పోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకొచ్చిన సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అధిక నిధుల కేటాయింపుతో అన్ని మౌలిక వసతులు సమకూరాయి. గడిచిన నాలుగేండ్లుగా విడుదలైన పల్లె ప్రగతి నిధులతో గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందింది. ప్రభుత్వ నిధులతో పాటు, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో కోటి రూపాయలకు పైగా వెచ్చించి గ్రామంలో సీసీరోడ్లు, సైడ్‌డ్రైన్లు, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణాలు పూర్తి చేసి ఉపయోగంలోకి తెచ్చారు. దీంతో గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందింది. ప్రభుత్వం విడుదల చేసిన లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని వీధులన్నీ సీసీలుగా మారాయి. గ్రామంలో 14 సీసీ రోడ్లు ఉండగా, 16 డ్రైన్ల ఏర్పాటుతో పరిశుభ్రతకు నిదర్శనంగా నిలుస్తున్నది. గ్రామంలో 20 గుంటల విస్తీర్ణంలో సుమారు 2వేల మొక్కలతో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో అవి పెరిగి పెద్దవి కావడంతో గ్రామంలో పచ్చదనం నిండుకుంది. వైకుంఠ ధామం ఏర్పాటుతో అంతిమ సంస్కారాలకు ఇబ్బంది తప్పింది.

### గ్రామంలో చేపట్టిన అభివృద్ధి

- గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.48లక్షలు
- డ్రైనేజీల ఏర్పాటుకు రూ.10లక్షలు
- కేసీఆర్ కిట్టు రూపంలో 12మంది లబ్ధిదారులకు రూ. 1.50 లక్షలు
- ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌కు రూ.10లక్షలు
- వైకుంఠధామానికి రూ.12 లక్షలు
- డంపింగ్‌యార్డు (సెగ్రిగేషన్ షెడ్ ) రూ.2.36లక్షలు
- గొర్రెల పంపిణీ లబ్ధిదారులు నలుగురికి రూ.2.80లక్షలు
- కల్యాణలక్ష్మి లబ్దిదారులు 8మందికి రూ.8లక్షలు
- ఆసరా పింఛన్లు 150మందికి నెలకు రూ.3.50లక్షలు

### ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి



మా గ్రామానికి సంబంధించి ఏ పని అడిగినా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పూర్తిగా సహకరిస్తుండు. దీంతో రూ.కోటికి పైగా నిధులతో అభివృద్ధి చేశాం. గ్రామంలోని వీధులన్ని సీసీరోడ్లుగా మార్చడంతో పాటు, సైడ్‌డ్రైన్ ఏర్పాటుకు ఆయన సహకారం ఎనలేనిది. ఆయన కృషి ఫలితంగానే మా గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఎవరికి ఏ బాధ ఉన్నా వెంటనే స్పందించి అండగా నిలుస్తడు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా.

– నలబోలు సక్కుబాయమ్మానారాయణరెడ్డి, సర్పంచ్, ఎల్‌బీనగర్


## భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకు పూజలు


నేరేడుచర్ల విజయదుర్గ ఆలయంలో కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు


మఠంపల్లి : అన్నపూర్ణదేవి అలంకారంలో దుర్గమ్మ


మేళ్లచెర్వు : లలితా త్రిపుర సుందరీ అలంకారంలో దుర్గమ్మ


నేరేడుచర్ల విజయదుర్గ ఆలయంలో


గరిడేపల్లి : పొనుగోడులో అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

షాపు అమ్మబడును
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలవు.నల్లగొండ.9247272429
NLG-323440

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

CHANGE OF NAME
I MOHAMMED KHALEEL UR RAHAMAN S/O. MOHAMMED AFZAL H.NO.5-4-39/A, PYARASABAGH NALGONDA TOWN & DIST. IN MY PASSPORT NO: L5558248 MY SURNAME AND FATHER SURNAME TYPOGRPHICAL MISTAKENLY MENTIONED AS MOHAMMED KHALEEL UR RAHAMAN S/O. MOHAMMED AFZAL. MY CORRECT NAME IS MOHD KHALEEL UR RAHAMAN S/O.MOHD AFZAL AND HENCEFORTH I SHALL BE CALLED AS MOHD KHALEEL UR RAHAMAN FOR ALL PURPOSES.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


## పంట నష్టపోయిన రైతును ఆదుకుంటాం

- ఎమ్మెల్యే సైదిరెడ్డి భరోసా


లిఫ్టు పైపు పగిలిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న లిఫ్ట్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు

చింతలపాలెం, అక్టోబర్ 19 : మండలంలోని పాత వెల్లటూరు గ్రామానికి చెందిన గడ్డం వీరయ్య మిర్చి పొలంలో కొన్ని రోజుల క్రితం లిఫ్ట్ పైపు పగిలి పొలంలోని మట్టి కొట్టుకుపోయింది. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు లిఫ్ట్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు గురువారం రైతు పొలానికి వెళ్లి లిఫ్ట్ పైపు పగిలిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ ఇలా జరుగకుండా చర్యలు తీసుకుంటామని రైతుకు హామీ ఇచ్చారు. నష్ట పోయిన పంటకు పరిహారం ఇచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పరిశీలించిన వారిలో లిఫ్టు చైర్మన్ ఎర్రం లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాంకోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్‌ఎస్ నాయకుడు గణేశ్


గరిడేపల్లిలో మాట్లాడుతున్న గణేశ్

గరిడేపల్లి, అక్టోబర్ 19 : వచ్చే ఎన్నికల్లో నిరంతరం ప్రజా సేవ కోసం తపించే ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పిట్ట గణేశ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన పలువురు పార్టీ అనుబంధ భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకుడు పిట్ట నర్సయ్య, పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.


వాషింగ్టన్‌లో బతుకమ్మ ఆడుతున్న కోదాడ యువతి

## వాషింగ్టన్‌లో బతుకమ్మ సంబురాలు

కోదాడ, అక్టోబర్ 19 : తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మను అమెరికాలోని వాషింగ్టన్‌లో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో కోదాడ ప్రాంత మహిళలు వారం రోజుగా ఆనందోత్సాహాలతో జరుపుకొంటున్నారు. వేడుకలో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని పెరిక భవన్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర, కుమార్తె, కోడలు పాల్గొన్నారు.


కోదాడలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర, కుమార్తె, కోడలు